ప్రజలకు సేవ చేసేందుకే ఉన్నా..

మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

శిలాఫలకాన్ని ప్రారంభిస్తున్న మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, పక్కన ఎంపీ, ఎమ్మెల్యే, కలెక్టర్

ములకలపల్లి, ఆగస్టు 20: వైద్యులు నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉంటూ వైద్యసేవలు అందించాలని, ప్రజా సేవ చేసేందుకే ఉన్నానని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. మండలంలోని మంగపేట గ్రామంలో రూ.56 కోట్లతో నిర్మించిన ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నూతన భవనాన్ని మంగళవారం మంత్రి పొంగులేటి, ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాంరెడ్డి, అశ్వారావుపేట ఎమ్మెల్యే జారె ఆదినారాయణతో కలిసి ప్రారంభించారు. తొలుత మంత్రి ఆసుపత్రి ప్రాంగణంలో మొక్కలు నాటారు. అనంతరం ప్రజల నుంచి పలు వినతులను స్వీకరించారు. కార్యక్రమంలో కలెక్టర్ జితేష్ వీ పాటిల్, డీసీఎంఎస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు, మువ్వా విజయ్ బాబు, ఆర్డీవో మధు, జిల్లా వైద్యారోగ్యశాఖ అధికారి భాస్కర్‌నాయక్, ఆర్అండ్‌బీ ఈఈ వెంకటేశ్వరరావు, అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో ముందుకు తీసుకెళ్తాం..

అశ్వారావుపేట టౌన్, ఆగస్టు 20: ప్రభుత్వం ఇచ్చిన ప్రతి హామీని అమలు చేసి తీరుతామని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. మంగళవారం ఆయన నియోజకవర్గంలోని ములకలపల్లి, అశ్వారావుపేట మండలాల్లో పలు అభివృద్ధి పనులను ప్రారంభించారు. అనంతరం పట్టణంలోని శ్రీశ్రీ కళ్యాణ మండపంలో జిల్లా స్థాయి అధికారులతో సమీక్ష నిర్వహించారు. సీఎం రేవంత్‌రెడ్డి ఆధ్వర్యంలో ఇందిరమ్మ పాలన దిశగా పాలన సాగిస్తున్నామని, ఇచ్చిన ప్రతి హామీని ప్రజకు అందించేందుకు పనిచేస్తున్నామని పేర్కొన్నారు. అధికారులు సమన్వయంతో పాలనకు సహకరించాలని కోరారు. ఎంపీ రామసహాయం రఘురాంరెడ్డి, ఎమ్మెల్యే జారే ఆదినారాయణ, ఇరిగేషన్ చైర్మన్ మువ్వా విజయబాబు, కలెక్టర్ జితేష్ వీ పాటిల్, ఎస్పీ రోహిత్ రాజ్, డీఎఫ్‌వో కృష్ణ గౌడ్ అధికారులు పాల్గొన్నారు.

అర్హులైన వారికి ఇళ్ల స్థలాలు ఇస్తాం..

అశ్వారావుపేట టౌన్, ఆగస్టు 20: అర్హులైన ప్రతి ఒక్క జర్నలిస్టుకు ప్రభుత్వం ఇళ్ల స్థలాలు ఇస్తుందని రెవెన్యూ శాఖ, గృహనిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. మంగళవారం అశ్వారావుపేటలో అధికారుల సమీక్ష సమావేశానికి మంత్రికి స్థానిక జర్నలిస్టులు సమస్యలతో కూడిన వినతిపత్రం అందజేశారు. మంత్రి సానుకూలంగా స్పందించడంతో జర్నలిస్టులు హర్షం వ్యక్తం చేశారు.

మంత్రి పొంగులేటి సుడిగాలి పర్యటన

అశ్వారావుపేట రూరల్, ఆగస్టు 20: మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మంగళవారం మండలంలోని పలు గ్రామాల్లో పర్యటించారు. నారాయణపురం, వినాయకపురం గ్రామాల్లోని గ్రామ పంచాయతీ భవనాలను ఎమ్మెల్యే జారే ఆదినారాయణ, ఎంపీ రఘురాంరెడ్డితో కలిసి మంత్రి ప్రారంభించారు. సున్నంబట్టి గిరిజన బాలుర వసతి గృహాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. గ్రామస్తులు పలు సమస్యలను మంత్రి తీసుకురాగా పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. అనంతరం గ్రామంలోని ఇటీవల మృతి చెందిన రమేష్, మహాలక్ష్మి కుటుంబాలను పరామర్శించారు.

పొంగులేటి పర్యటనకు తుమ్మల వర్గం దూరం

అశ్వారావుపేట రూరల్, ఆగస్టు 20: మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పర్యటనకు వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల వర్గీయులు గైర్హాజరయ్యారు. నారాయణపురం పంచాయతీ భవన ప్రారంభోత్సవానికి ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలు వివాదంగా మారాయి. పొంగులేటి వర్గీయులు ఏర్పాటు చేసిన ఫ్లెక్సీల్లో తుమ్మల ఫొటో చిన్నవిగా ఉండడంపై డీసీసీబీ డైరెక్టర్ నిర్మల పుల్లారావు పొంగులేటి వర్గీయులు మధ్య వాగ్వాదం జరిగింది.

28న మల్టీపర్పస్ కమ్యూనిటీ హాల్ శంకుస్థాపన

మాట్లాడుతున్న సేవ్ భద్రాద్రి అధ్యక్షుడు పాకాల దుర్గాప్రసాద్

బూర్గంపహాడ్(భద్రాచలం), ఆగస్టు 20: మల్టీపర్పస్ కమ్యూనిటీ హాల్ నిర్మాణ పనులకు ఈ నెల 28వ తేదీ ఉదయం శంకుస్థాపన చేయనున్నట్లు సేవ్ భద్రాద్రి సేవా సంఘం అధ్యక్షుడు పాకాల దుర్గాప్రసాద్ కోరారు. మంగళవారం ఆయన నివాసంలో ర్యదర్శి చారుగుండ్ల శ్రీనివాస్‌తో కలిసి విలేకరులతో మాట్లాడారు. మల్టీపర్పస్ కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి ప్రతిఒక్కరూ సహాయ, సహకారాలు అందించాలని కోరారు. సమావేశంలో మునికేశవ్, పరిమి సోమశేఖర్, భీమవరపు వెంకటరెడ్డి, కె.సంతోష్, చంద్రశేఖర్, బి.హరిశ్చంద్రనాయక్, మాధవరెడ్డి పాల్గొన్నారు.

ప్రతి పౌరుడు శాస్త్రీయ దృక్పథాన్ని అలవర్చుకోవాలి

ఇల్లెందు రూరల్, ఆగస్టు 20: ప్రతి పౌరుడు శాస్త్రీయ దృక్పథాన్ని అలవర్చుకోవాలని ప్రత్యామ్నాయ పౌరసమూహం బాధ్యుడు బండారు రమేష్ అన్నారు. మంగళవారం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో నేషనల్ సైంటిఫిక్ డేలో ఆయన మాట్లాడారు. మానవ హక్కుల కార్యకర్త డాక్టర్ నరేంద్ర దబోల్కార్ మార్గంలో ప్రతి ఒక్కరూ నడుచుకోవాలన్నారు. ప్రిన్సిపాల్ టి. ప్రభాకర్‌రావు, సిబ్బంది పాల్గొన్నారు.

మన రాష్ట్రం మన పత్రిక
నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్ Classifieds

WANTED

★ త్రివేణి హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 18K. Ph: 9160900024 / 9640400073.
NT-325792-All

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

బంద్‌ను విజయవంతం చేయండి

కొత్తగూడెం అర్బన్, ఆగస్టు 20: ఎస్సీ వర్గీకరణకు వ్యతిరేకంగా దేశ వ్యాప్తంగా బుధవారం జేఏసీ ఆధ్వర్యంలో బంద్‌కు పిలుపునిచ్చిన నేపథ్యంలో కొత్తగూడెంలో జరిగే బంద్‌ను విజయవంతం చేయాలని మాలమహానాడు నాయకులు, కార్యకర్తలు కోరారు. స్థానిక మధుర బస్తీ మాలమహానాడు కార్యాలయంలో జరిగిన సమావేశంలో మాలమహానాడు నాయకులు మాట్లాడుతూ.. మాలలందరూ సమైక్యంగా బంద్‌లో పాల్గొనాలని, భవిష్యత్‌లో వర్గీకరణకు వ్యతిరేకంగా నిర్విరామ పోరాటం చేయాలని పిలుపునిచ్చారు. బడికల సత్యమ్మ, సలాకుల లక్ష్మీ, కొప్పుల లావణ్య, పర్స అన్నపూర్ణ పాల్గొన్నారు.

మన రాష్ట్రం మన పత్రిక
నమస్తే తెలంగాణ

నమస్తే తెలంగాణ దినపత్రికలో
చందా కొరకై మరియు పత్రికా పంపిణీలో
ఏమైనా సమస్యలు ఉంటే సంప్రదించగలరు

సెల్ : 9182777073

నమస్తే తెలంగాణ దినపత్రికలో అన్ని రకాల
ప్రకటనలు (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు సంప్రదించగలరు

సెల్ : 9182777616

ఉప్పసాక ఆశ్రమ పాఠశాల వార్డెన్‌పై ఎమ్మెల్యే ఆగ్రహం

వసతిగృహం వార్డెన్‌పై ఆగ్రహం వ్యక్తం చేస్తున్న ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు

సారపాక, ఆగస్టు 20: మండలంలోని ఉప్పసాక బాలుర ఆశ్రమ పాఠశాల వసతి గృహాన్ని ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. తొలుత విద్యార్థుల హాజరు పట్టికను పరిశీలించారు. వసతిగృహంలో 76మంది ఉండగా 45మందే హాజరుపట్టికలో ఉండడంతో వార్డెన్ రాములుపై ఆగ్రహం వ్యక్తం చేశారు. వసతిగృహంలో విద్యార్థులకు మెనూ పాటిస్తున్నారా.. అని అడగ్గా మెనూ ఫొటో తీసుకువస్తానని చెప్పి వెళ్లి ఫొటోను ఎమ్మెల్యేకు చూపించడంతో అసహనం వ్యక్తం చేస్తూ ఐటీడీఏ పీవో, ఏటీడీవోకు ఫోన్ చేసి వార్డెన్‌పై శాఖాపరమైన చర్యలు తీసుకోవాలని ఫిర్యాదు చేశారు. విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని, మెనూ ప్రకారం అన్ని వంటకాలు వారికి అందించాలని ఆదేశించారు. ఎమ్మెల్యే వెంట సొసైటీ మాజీ చైర్మన్ పోతిరెడ్డి వెంకటేశ్వరరెడ్డి, లక్ష్మీపురం ఉపసర్పంచ్ పోతిరెడ్డి వెంకటేశ్వరరెడ్డి, ఇంగువ రమేష్, బాదం రమేష్‌రెడ్డి, దుగ్గెంపూడి కృష్ణారెడ్డి ఉన్నారు.

పారిశ్రామిక వాడను అభివృద్ధి చేయడమే లక్ష్యం

సారపాక, ఆగస్టు 20: పారిశ్రామిక వాడ సారపాకను పూర్తిస్థాయిలో అభివృద్ధి చేయడమే లక్ష్యమని ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు అన్నారు. మంగళవారం సారపాకలోని సుందరయ్యనగర్, పాత సారపాక, ఎస్సీ కాలనీ, వైఎస్ఆర్ కాలనీల్లో సీసీ రోడ్లు, డ్రైనేజీలు, కరెంటు లైన్ ఏర్పాటు కోసం రూ.60లక్షల అభివృద్ధి పనులకు ఆయన ప్రారంభోత్సవాలు చేశారు. మరో రెండు సీసీ రోడ్ల నిర్మాణ పనులకు శంకుస్థాపనలు చేశారు. కార్యక్రమంలో ముజాహిద్, ఎంపీడీవో జమలారెడ్డి, ఎంపీవో సునీల్‌శర్మ, ఐకేపీ ఏపీఎం నాగార్జున, పంచాయతీరాజ్ డీఈ, సారపాక ఈవో కంది మహేష్, నాయకులు వెంకటేశ్వరరెడ్డి, రమేష్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులను వేగంగా పూర్తిచేయాలి

మణుగూరు టౌన్, ఆగస్టు 20: అభివృద్ధి పనులను వేగంగా పూర్తిచేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు అన్నారు. మంగళవారం మున్సిపాలిటీలోని భగత్‌సింగ్ నగర్‌లో రూ.2.28 కోట్ల వ్యయంతో నిర్మించనున్న 800 కేఎల్ తాగునీటి ట్యాంక్ నిర్మాణ పనులను ఆయన అధికారులతో కలిసి ప్రారంభించారు. కార్యక్రమంలో ఈఈ రంజిత్, శ్రీనివాసరావు, సత్యనారాయణ, మున్సిపల్ కమిషనర్ ఉమామహేశ్వరరావు, నాయకులు నవీన్, సైదులు, శ్రీనివాసరెడ్డి, గణేశ్‌రెడ్డి, అబ్దుల్లా బాబ్‌జాన్ తదితరులు ఉన్నారు.

నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

పర్ణశాల, ఆగస్టు 20: మండలంలోని పర్ణశాల విద్యుత్ ఉప కేంద్రంపై పెరుగుతున్న వినియోగానికి 3.15 ఎంవీఏ పవర్ ట్రాన్స్‌ఫార్మర్ స్థానంలో 5ఎంవీఏ ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు చేస్తున్నందున బుధవారం ఉదయం 9 నుంచి సాయంత్రం 5 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయడం జరుగుతుందని విద్యుత్‌శాఖ అధికారి మోహన్‌రెడ్డి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు.

రైతులకు రుణాలు అందించాలి

గుండాల, ఆగస్టు 20: రుణమాఫీ రైతుల పాలిట శాపంగా మారిందని ఏఐకేఎంఎస్ మండల అధ్యక్షుడు పూనెం లక్ష్మయ్య అన్నారు. రైతులు రోజుల తరబడి బ్యాంకులు, సొసైటీల చుట్టూ తిరుగుతున్నా.. ఈసీ తీసుకొస్తేనే రుణాలు ఇవ్వడానికి అవకాశం ఉందనడంతో కొంతమంది రైతులు దిక్కుతోచని స్థితిలో ఉన్నారన్నారు. కలెక్టర్ జో క్యం చేసుకొని ఎటువంటి షరతులు లేకుండా రైతులకు మంజూరైన రుణమాఫీ అందించాలని కోరారు.

పీవోడబ్ల్యూ రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయాలి

టేకులపల్లి, ఆగస్టు 20: ఈ నెల 31నుంచి సెప్టెంబర్ 1,2 తేదీల్లో హైదరాబాద్‌లో జరిగే పీవోడబ్ల్యూ రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయాలని పీవోడబ్ల్యూ నాయకురాలు అలెం భూలక్ష్మి పిలుపునిచ్చారు. మంగళవారం మండల కేంద్రంలో రాష్ట్ర మహాసభల ప్రచార కరపత్రాలను ఆమె ఆవిష్కరించారు.

కాలువకు పడ్డ బుంగని పూడ్చండి

చంద్రుగొండ, ఆగస్టు 20: మండలంలోని సీతాయిగూడెం వెంగళరావు ప్రాజెక్టు కాలువకు పడ్డ బుంగను వెంటనే పూడ్చాలని టీడీపీ నాయకులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం మండల కమిటీ ఆధ్వర్యంలో తహసీల్దార్ సంధ్యారాణికి బుంగను పూడ్చాలని వినతిపత్రం సమర్పించారు.

కోల్‌కత్త ఘటన నిందితులను శిక్షించాలి

మణుగూరు టౌన్: పీవోడబ్ల్యూ, పీడీఎస్ ఆధ్వర్యంలో ఆందోళన, ఇల్లెందు రూరల్‌లో కొవ్వొత్తుల ప్రదర్శన..

మణుగూరు టౌన్, ఆగస్టు 20: కోల్‌కత్తాలో వైద్య విద్యార్థినిపై లైంగిక దాడి, హత్యకు పాల్పడిన దోషులను కఠినంగా శిక్షించాలని కోరుతూ సీపీఐ ఆధ్వర్యంలో పట్టణంలో నల్లబ్యాడ్జీలతో ఆందోళన చేపట్టారు. కార్యక్రమంలో మున్నా లక్ష్మీకుమారి, జంగం మోహన్‌రావు, దుర్గ్యాల సుధాకర్, సర్వర్, గడ్డం వెంకటేశ్వర్లు, కొత్తపల్లి సీతారాములు, తోట రమేశ్, మంగి వీరయ్య, బొలగాని సమ్మక్క ప్రమీల, పాయం లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

పీవోడబ్ల్యూ, పీడీఎస్‌యూ ఆధ్వర్యంలో ర్యాలీ

కోల్‌కత్తా హత్యాచార ఘటనకు నిరసనగా పీవోడబ్ల్యూ, పీడీఎస్‌యూ ఆధ్వర్యంలో మంగళవారం భారీ ర్యాలీ నిర్వహించారు. డివిజన్ కార్యదర్శి సున్నం భూలక్ష్మీ, పీడీఎస్‌యూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు దుర్గం ప్రణయ్ మాట్లాడుతూ.. నిందితులను కఠినంగా శిక్షించాలన్నారు. రాపర్తి లక్ష్మి నరసమ్మ, పుష్ప, రజిత, శాంతకుమారి, నాజర్‌పాషా మిడిదొడ్ల నాగేశ్వరరావు, అంగోత్ మంగీలాల్, సాధనపల్లి రవి, నాయిని కొండన్న ఉన్నారు.

దోషులను ఉరితీయాలి

ఇల్లెందు రూరల్, ఆగస్టు 20: కోల్‌కత్తా ఘటన దుండగులను ఉరితీయాలని ఐఎఫ్‌టీయూ జిల్లా కార్యదర్శి షేక్ యాకూబ్‌షావలి అన్నారు. మంగళవారం ఐఎఫ్‌టీయూ ఆధ్వర్యంలో కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. దాసరి సంధ్య, వరలక్ష్మి, అరుణ, రమణ, దుర్గ,రమ, పుష్ప, నాగమణి, స్వప్న, పద్మ పాల్గొన్నారు.

ఇంటింటి సర్వేపై బీఎల్‌వోలకు శిక్షణ

దుమ్ముగూడెం: మాట్లాడుతున్న తహసీల్దార్ అశోక్‌కుమార్

సారపాక, ఆగస్టు 20: ఓటర్ల జాబితాకు సంబంధించి బీఎల్‌వోలు, ఎన్నికల సూపర్‌వైజర్లకు తహసీల్దార్ కార్యాలయంలో డీఎంఎల్‌టీ భాస్కర్, తహసీల్దార్ ముజాహిద్ మంగళవారం శిక్షణ నిర్వహించారు. మంగళవారం నుంచి అక్టోబర్ 18 వరకు బీఎల్‌వోలు ఇంటింటికి వెళ్లి సర్వే నిర్వహించి ఓటర్ల జాబితాలో తప్పులను నమోదు చేసుకోవాలన్నారు. ఇంటింటి సర్వే తర్వాత ఓటరు జాబితా ముసాయిదా సిద్ధం చేస్తామని తెలిపారు. ఆర్ఐ నర్సింహారావు, ఎన్నికల సూపర్‌వైజర్లు, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

దుమ్ముగూడెంలో..

దుమ్ముగూడెం, ఆగస్టు 20: దుమ్ముగూడెం తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ అశోక్‌కుమార్ బీఎల్‌వో, సూపర్‌వైజర్లకు మంగళవారం శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించారు. శిక్షణలో ఎస్ఎస్ఆర్–2025 ఓటర్ల వివరాలకు సంబంధించి అవగాహన కల్పించారు. కొత్త ఓటరు నమోదు, మరణించిన వారి జాబితా, మార్పులు, చేర్పులు, డబుల్ ఓటర్స్, డీఎస్ఎల్‌పీఎస్సీలకు అవగాహన కల్పించారు. సమావేశంలో సీనియర్ అసిస్టెంట్ కే నర్సింహారావు, గిర్దావర్ కే వెంకటేశ్వరరావు, కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

రెండు లక్షలకు పైన ఉన్న అప్పులు చెల్లించాలి

చంద్రుగొండ, ఆగస్టు 20: బ్యాంకులు, సొసైటీల్లో రెండు లక్షల కంటే ఎక్కువ అప్పు ఉన్న రైతులు వెంటనే అప్పు చెల్లిస్తే వెంటనే రుణమాఫీ వస్తుందని ఏడీఏ అబ్జల్‌బేగం అన్నారు. మంగళవారం స్థానిక రైతువేదికలో రైతు రుణమాఫీపై నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ఆమె మాట్లాడారు. తొలుత బీఆర్ఎస్ మండల నాయకులు కండీషన్లు పెట్టకుండా రుణమాఫీ చేయాలని డిమాండ్ చేశారు. రైతాంగ సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని ఏడీఏ హామీ ఇచ్చారు. రుణమాఫీ రాని రైతులు ప్రజావాణిలో దరఖాస్తు చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో ఏవో వినయ్, ఏఈవోలు, బీఆర్ఎస్ నాయకులు దారా బాబు, నల్లమోతు వెంకటనారాయణ, మేడా మోహన్‌రావు తదితరులు పాల్గొన్నారు.

రుణమాఫీ వివరాల కోసం రైతుల తిప్పలు

పాల్వంచ రూరల్, ఆగస్టు 20: రైతులు రుణమాఫీ వివరాలు తెలుసుకునేందుకు తిప్పలు పడుతున్నారు. రుణమాఫీ పద్దతిలో స్పష్టత లేకపోవడంతో రైతులు బ్యాంకులు, కార్యాలయాలు చుట్టూ తిరుగుతున్నారు. రైతులు మంగళవారం జగన్నాధపురం రైతు వేదిక వెళ్ళారు. వ్యవసాయ శాఖ అధికారులు రైతుల నుంచి దరఖాస్తులు స్వీకరించి ఫిర్యాదులు నమోదు చేసుకుంటున్నారు. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన రైతుల నుంచి ఇరవై దరఖాస్తులు స్వీకరించారు. డీసీఎంఎస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు మంగళవారం ఏవో శంభో శంకర్‌తో రైతులు ఎదుర్కొంటున్న సమస్యలపై చర్చించారు. రైతులు ఈ నెల చివరి వరకు తమ వివరాలు తెలపాలని ఏవో శంభో శంకర్ తెలిపారు.

కాంట్రాక్టు కార్మికుడి ఆత్మహత్యకు ప్రభుత్వమే బాధ్యత వహించాలి

ఇల్లెందు రూరల్, ఆగస్టు 20: సూర్యాపేట ఏరియా ఆసుపత్రిలో ఔట్‌సోర్సింగ్ ఉద్యోగం చేస్తున్న షేక్ వసీం ఆత్మహత్యకు ప్రభుత్వమే బాధ్యత వహించాలని సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి అబ్దుల్ నభి అన్నారు. మంగళవారం ప్రభుత్వాసుపత్రి ఎదుట నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వసీంకు ముగ్గురు ఆడపిల్లలు ఉన్నారని,వారి ఆరోగ్యం సరిగ్గా లేక అవస్థలు పడ్డారన్నారు. మూడు నెలలుగా జీతాలు రాకపోవడంతో వసీం ఆర్థిక ఇబ్బందులతో ఆత్మహత్య చేసుకున్నాడని ఆరోపించారు. కార్మికుడి ఆత్మహత్యను తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. తాళ్లూరి కృష్ణ, శ్రీదేవి, ఉమాదేవి, సునీత, రేణుకా, రత్నకుమారి, కరుణ, లత పాల్గొన్నారు.

ఫొటోగ్రఫీ ఒక సామాజిక బాధ్యత

అశ్వారావుపేట టౌన్, ఆగస్టు 20: ఫొటోగ్రఫీ వృత్తిని సామాజిక బాధ్యతగా తీసుకుని రాణిస్తున్నందుకు సంతోషంగా ఉందని సీనియర్ ఫొటోగ్రాఫర్స్ పసుపులేటి ఆదినారాయణ, కేఎన్‌వీ ఆంజనేయులు అన్నారు. ప్రపంచ ఫొటోగ్రఫీ దినోత్సవ వేడుకలను మంగళవారం పట్టణ కేంద్రంలోని ఆర్అండ్‌బీ గెస్ట్‌హౌస్ ఆవరణలో నిర్వహించారు. తొలుత ఫొటో కెమేరాను కనుగొన్న లూయిజ్ డాగ్రే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళ్ళర్పించారు. అనంతరం కేక్ కట్ చేసి ఆయన సేవలను కొనియాడారు.గోపీ రజాక్, షఫీ, రాము, నాగేశ్వరావు, వెంకటేశ్వరావు, ఫ్రాన్సిస్, పండు తదితరులు పాల్గొన్నారు.

కౌలు రైతు బలవన్మరణం

పెట్టుబడి సాయం దొరకక పురుగుల మందుతాగి ఆత్మహత్య

వగ్గెల ప్రసాద్(ఫైల్)

జూలూరుపాడు, ఆగస్టు 20: పంటకు పెట్టుబడి సాయం దొరకకపోవడంతో ఓ కౌలు రైతు పురుగుల మందుతాగి బలవన్మరణానికి పాల్పడ్డాడు. ఈ ఘటన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జూలూరుపాడు మండలం శంభునిగూడెంలో మంగళవారం చోటు చేసుకుంది. పోలీసుల కథనం ప్రకారం.. గ్రామానికి చెందిన కౌలు రైతు వగ్గెల ప్రసాద్(36) కొన్నేళ్లుగా అదే గ్రామంలో భూమిని కౌలుకు తీసుకొని వ్యవసాయం చేస్తున్నాడు. ఈ ఏడాది కూడా ఐదెకరాల భూమిని కౌలుకి తీసుకొని పత్తి పంట సాగు చేశాడు. మరో రెండు ఎకరాల భూమిలో వరి నాట్లు వేసేందుకు పెట్టుబడి సాయం కోసం తెలిసిన వారి వద్ద అప్పు అడిగినా పుట్టలేదు. దీంతోపాటు పత్తి పంటకు ఎరువులు, పురుగు మందులు పిచికారీ చేయాల్సి రావడంతో దానికి కూడా అప్పు లభించలేదు. దీంతో మనస్తాపం చెందిన ప్రసాద్ ఈ నెల 19న చేను వద్ద పురుగుల మందు సేవించాడు. గమనించిన కుటుంబ సభ్యులు కొత్తగూడెం ప్రభుత్వ ఆస్పత్రికి తరలించగా.. చికిత్స పొందుతూ మంగళవారం మృతిచెందాడు. మృతుడు ప్రసాద్‌కు భార్య ఉషారాణి, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. మృతుడి భార్య ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

ట్రాక్టర్ బోల్తాపడి ఇద్దరి మృతి

అశ్వాపురం, ఆగస్టు 20: ట్రాక్టర్ బోల్తాపడి ఇద్దరు మృతి చెందిన ఘటన సోమవారం రాత్రి ములకలపల్లి మండలంలో చోటు చేసుకుంది. అశ్వాపురం మండలం తుమ్మలచెరువు గ్రామానికి చెందిన తాటి ప్రసాద్‌కు ములకలపల్లి మండలం వీకే.రామవరం గ్రామానికి చెందిన నాగమణితో కొద్దిరోజుల క్రితం పెళ్లి కుదిరింది. త్వరలో పెళ్లి పీటలు ఎక్కాల్సిన వారిని ట్రాక్టర్ రూపంలో మృత్యువు వెంటాడింది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. ప్రసాద్, నాగమణి ఇద్దరు ట్రాక్టర్ వేసుకొని వస్తుండగా వీకే.రామవరం వద్ద సోమవారం రాత్రి ట్రాక్టర్ బోల్తాపంది. ఈ ప్రమాదంలో ఇద్దరూ అక్కడికక్కడే మృతిచెందారు. నిశ్చితార్థం చేసుకున్న ఆ జంట ట్రాక్టర్ ప్రమాదరూపంలో మృత్యువు కబలించడంతో ఇరు కుటుంబాలు దుఃఖసాగరంలో మునిగిపోయాయి.

చికిత్స పొందుతూ వ్యక్తి మృతి

దమ్మపేట, ఆగస్టు 20: రోడ్డు ప్రమాదంలో గాయపడిన వ్యక్తి ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతిచెందిన ఘటన మంగళవారం జరిగింది. పోలీసులు తెలిపిన వివరాలిలా వున్నాయి.. సత్తుపల్లి మండలం, రామానగరం గ్రామానికి చెందిన రాయల కృష్ణ (45) సోమవారం మందలపల్లి క్రాస్ రోడ్డు నుంచి మందలపల్లిలో ఉంటున్న తన తల్లి ఇంటికి నడిచి వెళ్తుండగా వెనుక నుంచి వచ్చిన మోటర్ సైకిల్ ఢీకొట్టింది. ఈ ఘటనలో తీవ్ర గాయాలైన కృష్ణను వరంగల్ తరలించగా చికిత్స పొందుతూ మంగళవారం మృతిచెందాడు. మృతుడి సోదరుడు సాయికుమార్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

రాసన్నగూడెంలో మరొకరు..

అశ్వారావుపేట టౌన్, ఆగస్టు 20: రోడ్డు ప్రమాదంలో గాయపడిన వ్యక్తి చికిత్స పొందుతూ మంగళవారం మృతి చెందాడు. ఎస్సై శివరామకృష్ణ తెలిపిన వివరాల ప్రకారం.. ఏపీలోని ఏలూరు జిల్లా జీలుగుమిల్లి మండలం, రాసన్నగూడెం గ్రామానికి చెందిన సింగలదేవి సత్యనారాయణ (65) ఈ నెల 12న ద్విచక్రవాహనంపై రాజమండ్రి వెళ్లి రాత్రి స్వగ్రామానికి వస్తున్నాడు. అశ్వారావుపేట మండలం రామన్నగూడెం వద్ద ఎదురుగా వచ్చిన మినీ వ్యాన్ బైక్‌ను ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన సత్యనారాయణ రాజమండ్రిలోని ఓ ప్రైవేటు వైద్యశాలలో చికిత్స పొందుతూ మంగళవారం మృతిచెందాడు. మృతుని కుమారుడు బాలకృష్ణ ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

చైన్‌స్నాచింగ్‌కు పాల్పడిన యువకులు

రామవరం, ఆగస్టు 20: విధులు నిర్వహించుకొని బైక్‌పై ఇంటికొస్తున్న మహిళను అటకాయించి చైన్‌స్నాచింగ్‌కు పాల్పడిన ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. బాధితురాలు తెలిపిన వివరాల ప్రకారం.. రాఖీ పండుగ రోజు మేకల లావణ్య సింగరేణి మెయిన్ హాస్పిటల్‌లో విధులు ముగించుకొని రుద్రంపూర్ వస్తున్న క్రమంలో ధన్‌బాద్ పోచమ్మ గుడి వద్ద అటకాయించారు. మెడలో ఉన్న చైన్‌ను లాగే క్రమంలో ప్రతిఘటించింది. దుండగులు చైన్ తెంపుకొని పారిపోయారు. బాధిత మహిళ ఫిర్యాదు మేరకు టూ టౌన్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

యువకుడికి పాముకాటు

ఆళ్లపల్లి, ఆగస్టు 20 : పొలం పనులకు వెళ్లిన యువకుడు పాముకాటుకు గురైన ఘటన మండలంలో మంగళవారం చోటు చేసుకుంది. కుటుంబ సభ్యులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి.. బోడాయికుంట గ్రామానికి చెందిన పాయం నర్సింహారావు కొడుకు సుశాంత్ రోజులాగానే పొలం పనులకు వెళ్లాడు. పొలం పనులు చేస్తుండగా ప్రమాదవశాత్తు పాము కాటేసింది. స్థానికులు అతడిని ఆళ్లపల్లి పీహెచ్‌సీకీ, అక్కడి నుంచి మెరుగైన వైద్యం కోసం కొత్తగూడెం పట్టణానికి తరలించారు.

నకిలీ ముద్దాయిని ప్రవేశపెట్టినందుకు ఎనిమిది మందికి జైలు

కొత్తగూడెం టౌన్, ఆగస్టు 20: ఒక కేసు విషయంలో అసలు ముద్దాయికి బదులుగా నకిలీ ముద్దాయిని ప్రవేశపెట్టినందుకు ఎనిమిది మందికి ఏడాది జైలు, జరిమానా విధిస్తూ మంగళవారం కొత్తగూడెం మూడవ అదనపు జుడీషియల్ ఫస్ట్‌క్లాస్ మెజిస్ట్రేట్ శివనాయక్ తీర్పు చెప్పారు. కేసు వివరాలిలా ఉన్నాయి.. 2010లో జరిగిన ఒక కేసు 2013 ఫైనల్‌కు వచ్చింది. తీర్పు చెప్పే సమయంలో అసలు ముద్దాయికి బదులు నకిలీ వ్యక్తి కోర్టుకు హాజరవుతున్నట్లు సమాచారం పోలీసుల ద్వారా జడ్జి గుర్తించిన అప్పటి మొదటి అదనపు జ్యుడిషియల్ ఫస్ట్‌క్లాస్ మెజిస్ట్రేట్ కిరణ్మయి ఆధార్ కార్డుతో పూర్తి వివరాలు సమర్పించాలని కోర్టు కానిస్టేబుల్స్‌ను ఆదేశించారు. ఈ కేసులో పది మంది ఉండగా ఏడవ ముద్దాయి నాగరాజు అలియాస్ డెక్కు రాజుకు బదులుగా చిత్తారి సూర్యనారాయణ హాజరైనట్లు నేరాన్ని అంగీకరించారు. జడ్జి ఆదేశాల మేరకు వన్‌టౌన్ పోలీసులు కేసు నమోదు చేశారు. కేసు దర్యాప్తు అనంతరం కోర్టులో చార్జిషీట్ దాఖలు చేశారు. సాక్షుల విచారణ అనంతరం నకిలీ ముద్దాయిలను ప్రవేశపెట్టినందుకు లాయర్ దుర్గారావుతో పాటు ఏడుగురికి ఏడాది జైలు, జరిమాన విధించారు. ఏసీపీవో లావణ్య ప్రాసిక్యూషన్ నిర్వహించగా కోర్టు లైజన్ ఆఫీసర్ ఎస్‌కే గని, కోర్టు డ్యూటీ ఆఫీసర్ కామేశ్ సహకరించారు.

సింగరేణి పాఠశాలలో వృక్ష రక్షాబంధన్

కొత్తగూడెం అర్బన్: రాఖీ వేడుకల్లో పాల్గొన్న విద్యార్థినులు

కొత్తగూడెం అర్బన్, ఆగస్టు 20: పాఠశాల పర్యావరణ సంరక్షణ కమిటీ ఆధ్వర్యంలో సింగరేణి ఉన్నత పాఠశాలకు వృక్షా రక్షాబంధన్ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు మొక్కలకు రాఖీలు కట్టారు. కార్యక్రమంలో హెచ్‌ఎం సాయిసుజాత, ఎన్విరాన్‌మెంట్ క్లబ్ టీచర్స్ పూల్‌సింగ్, వనిత, మల్లీశ్వరి, శ్రీదేవి, శివరంజని, ఉష, కల్యాణి, నాగప్రసన్న, దేవప్రియ, మంజులత, కుమారి, నాగమణి పాల్గొన్నారు.

వృక్షాలే జగతికి జీవనాధారం

అన్నపురెడ్డిపల్లి: వృక్షానికి రాఖీ కడుతున్న చిన్నారులు

అన్నపురెడ్డిపల్లి, ఆగస్టు 20: వృక్షాలే జగతికి జీవనాధారమని ఎర్రగుంట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఆనంద్‌కుమార్ అన్నారు. మంగళవారం పాఠశాలలో వృక్ష రక్షాబంధన్ నిర్వహించారు. విద్యార్థులు వృక్షాలకు రాఖీలు కట్టి వృక్షాల పట్ల తమ ప్రేమను చాటుకున్నారు.

గోల్కొండ ముత్యాలమ్మ తల్లి బోనాలు

గోల్కొండ ముత్యాలమ్మ తల్లికి పూజలు చేస్తున్న భక్తులు

పర్ణశాల, ఆగస్టు 20: పర్ణశాల గ్రామంలో ఉన్న గ్రామదేవత గోల్కొండ ముత్యాలమ్మ తల్లి బోనాల వేడుకలను మంగళవారం నిర్వహించారు. మహిళలు ప్రత్యేకంగా అమ్మవారికి చీర జాకెట్‌తో బోనాలను సమర్పించి పూజలు చేశారు. కార్యక్రమంలో ముసలి గోవిందు, శ్రీలత, గోసంగి నరసింహారావు, దివ్య, శ్రీకాంత్, సౌందర్య, కల్లాకుల ప్రవీణ్, మల్లేశ్వరి, కరకు గురుమూర్తి, శ్రీదేవి పాల్గొన్నారు.

వాటర్ సప్లయ్ కార్మికులకు పనులు కల్పించాలి

మాట్లాడుతున్న యర్రగాని కృష్ణయ్య

కొత్తగూడెం సింగరేణి, ఆగస్టు 20: సింగరేణి కొత్తగూడెం కార్పొరేట్ పరిధిలో అనేక సంవత్సరాల నుంచి పనిచేస్తున్న వాటర్ సప్లై కాంట్రాక్టు కార్మికులను పనిలోకి తీసుకోవాలని ఏఐటీయూసీ సింగరేణి కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్ రీజియన్ కార్యదర్శి యర్రగాని కృష్ణయ్య డిమాండ్ చేశారు. మంగళవారం కార్పొరేట్‌లో వాటర్ సప్లై కాంట్రాక్టు కార్మికుల జనరల్ బాడీ సమావేశంలో ఆయన మాట్లాడారు. సుమారు 20 సంవత్సరాలకు పైగా నుంచి ఈ విభాగంలో కాంట్రాక్టు కార్మికులు పనిచేస్తున్నారని, ప్రస్తుత టెండర్‌లో సివిల్ అధికారులు కొన్ని సాంకేతిక కారణాలను చూపించి కొంతమందిని మాత్రమే తీసుకోవడం, మిగిలిన వారిని వద్దని చెప్పడం సరికాదని, అందరికీ పని కల్పించాలని కోరారు. క్రిష్టఫర్, రమేష్, ప్రవీణ్ పాల్గొన్నారు.

ఆరు గ్యారెంటీలను అమలు చేయాలి

పోస్టర్ ఆవిష్కరిస్తున్న నిమ్మల రాంబాబు

పాల్వంచ, ఆగస్టు 20: కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారెంటీలను అమలు చేయాలని సీపీఐ ఎంఎల్ మాస్ లైన్ జిల్లా నాయకుడు నిమ్మల రాబాబు డిమాండ్ చేశారు. పట్టణంలోని ఆ పార్టీ కార్యాలయంలో మంగళవారం జరిగిన సమావేశంలో ఈ నెల 24వ తేదీన హైదరాబాద్‌లో ఇందిరాపార్కు వద్ద జరిగే ఆందోళనను జయప్రదం చేయాలని కోరుతూ వాల్ పోస్టర్‌ను ఆవిష్కరించారు. కార్యక్రమంలో పూనెం రమేష్, భాస్కర్, వెంకటేశ్వర్లు, మర్మం పార్వతి, దినకర్, సత్యం తదితరులు పాల్గొన్నారు.